ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-11-2025,బుధవారం

# రెండు తెలుగు రాష్ట్రాల్లో మొంథా తుఫాన్ బీభత్సం



.14 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 8 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

.తుఫాన్ ప్రభావంతో పాఠశాలలు, కాలేజీలకు రేపు సెలవు

.తెలంగాణలో కూడా మొంథా తుఫాన్ పంజా

.జాగ్రత్తలు తప్పనిసరి-వాతావరణ శాఖ హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్29:**రెండు తెలుగు రాష్ట్రాల్లో మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపుతోంది.కోస్తా ఆంధ్రలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంది.వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం, మొంథా తుపాన్ కొద్ది గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారి క్రమంగా బలహీనపడనుంది. అర్ధరాత్రి 11:30 నుంచి 12:30 మధ్యలో నరసాపూర్ సమీపంలో తీరం దాటిన తుఫాన్ కారణంగా సముద్రం ఉగ్రరూపం దాల్చింది.అలలు ఎగిసిపడుతుండగా,గంటకు 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి.వాతావరణ శాఖ ఏపీలో 14 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్,8 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం, విశాఖపట్నం,విజయనగరం,అనకాపల్లి జిల్లాల్లో అతి భారీవర్షాలు కురిసే అవకాశంఉంది. అల్లూరిసీతారామరాజు,కృష్ణా,గుంటూరు,బాపట్ల,పల్నాడు,నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది.కాకినాడ,గోదావరి,ప్రకాశం,కడప,కర్నూలు, అనంతపురం జిల్లాల్లోనూ భారీ వర్షాలు కొనసాగుతాయని తెలిపింది.తుఫాన్ ప్రభావంతో పాఠశాలలు,కాలేజీలకు రేపు సెలవు మొంథా తుఫాన్ ప్రభావం కోనసీమ జిల్లాల్లో తీవ్రంగా ఉంది.పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తీరప్రాంతాలు చీకట్లో మునిగిపోయాయి.ప్రభుత్వం అత్యవసరర్యల భాగంగా ఏపీలోని 19జిల్లాల్లో రేపు పాఠశాలలకు సెలవు ప్రకటించింది.విజయనగరం, మన్యం,అనకాపల్లి,అల్లూరి,విశాఖపట్నం,కోనసీమ,కాకినాడ,తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి,ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు, ప్రకాశం,బాపట్ల,పల్నాడు,కడప,తిరుపతి,నెల్లూరు జిల్లాల్లో స్కూళ్లకు సెలవు అమల్లో ఉంటుంది.అదనంగా,నెల్లూరు,అనకాపల్లి,కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కాలేజీలకు కూడా సెలవులు ప్రకటించారు.కాకినాడ జిల్లాలో అక్టోబర్31 వరకు విద్యాసంస్థలకు సెలవులు కొనసాగుతాయి. ప్రకాశం,శ్రీశైలంలో వర్ష బీభత్సం ప్రకాశం జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది.రాత్రి నుండి కురుస్తున్న వర్షాల వల్ల పలు చెరువులు పొంగిపొర్లాయి. ఒల్లూరు చెరువుకు గండి పడటంతో వరదనీరు విబీ16 రహదారిపైకి వచ్చి రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్నాయి.రక్షణ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. శ్రీశైలంలోనూ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.పలు కాలనీల్లోకి వరదనీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.శ్రీశైలం డ్యామ్ సమీపంలో కొండచరియలు విరిగిపడటంతో రహదారి మూసివేయబడింది.లింగాల గట్టులో మత్స్యకారుల ఇళ్లు నీటమునిగిపోయాయి.తెలంగాణలో కూడా మొంథాతుఫాన్ పంజా మొంథాతుఫాన్ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపైన కూడా గట్టిగానే పడింది.అర్ధరాత్రి నుంచి హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురుస్తోంది.అనేక ప్రాంతాలు నీటమునిగిపోవడంతో రవాణా వ్యవస్థ దెబ్బతిన్నది.వాతావరణ శాఖ తెలంగాణలోని నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్,తొమ్మిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్,పదకొండు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.భద్రాద్రి కోతగూడెం,ఖమ్మం,ములుగు,నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.హనుమకొండ,భూపాలపల్లి,మహబూబాబాద్,మంచిర్యాల,నల్గొండ,పెద్దపల్లి, సూర్యాపేట,వరంగల్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.జాగ్రత్తలు తప్పనిసరి-వాతావరణ శాఖ హెచ్చరికప్రజలు అవసరం లేకుండా ఇళ్ల >>2



## వరద బాధితులకు ఉచ్నితగా నిత్యావసర సరుకులు: చంద్రబాబు

**విజయవాడ,అక్టోబర్29:**మొంథా తుపాను కారణంగా ప్రభావితమైన ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన విధంగా,ఈ పంపిణీని తక్షణం ప్రారంభించాలని ప్రభుత్వం సివిల్ సప్లైస్ కమిషనర్‌కు ఆదేశాలు జారీచేసింది.నిత్యావసరాల వివరాలు, లబ్ధిదారులు ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు,చేనేత కార్మికులు,అలాగే పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి ఈ నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైంది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ వివరాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.పంపిణీ చేయనున్న నిత్యావసరాలు (ఒక్కో కుటుంబానికి):బియ్యం: సాధారణ కుటుంబాలకు 25కేజీలు (మత్స్యకారులు,చేనేత కార్మికులకు 50కేజీలు).పప్పు:1కిలోకందిపప్పు.నూనె:1 లీటర్ పామాయిల్. ఉల్లిపాయలు: 1కిలో. బంగాళాదుంపలు: 1కిలో.పంచదార: 1కిలో.కూరగాయలు,ఉల్లిపాయల సరఫరా నిరంతరంగా సాగేందుకు మార్కెటింగ్ కమిషనర్ పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వం సూచించింది.పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు,అధికార యంత్రాంగం అన్ని 14,415 రేషన్ షాపులకు ఈ సరుకులను చేర్చింది.సహాయక చర్యల సమన్వయం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు,ఆహారం,నిత్యావసరాల పంపిణీని హోమ్,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత,రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమన్వయం చేస్తున్నారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.ఈదురుగాలులు కూడా బలంగా వీస్తున్నాయి. మత్సకారులు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు చేశారు. ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని అధికారులు ప్రకటిస్తున్నారు. తెలంగాణ పరిధిలో జీహెచ్ఎంసి వారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు రావద్దని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే మూడురోజులు పాఠశాల, కళాశాలలకు సెలవును మంజూరు చేసింది.

## తేమ నిబంధన సడలించి పత్తి రైతుల కష్టాలు తీర్చండి




**హైదరాబాద్,అక్టోబర్29:**తెలంగాణలోని పత్తి రైతుల సమస్యలు,తేమ శాతం సడలింపు,కనీసమద్దతు ధర పెంపు వంటి అంశాల పై రాష్ట్రరోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలకవిజ్ఞప్తి చేశారు.మంగళవారం ముంబైలో కాటన్‌కార్పొరేషన్ ఆఫ్ఇండియా (సీసీఐ) ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ లలిత్‌కుమార్ గుప్తాను ఆయనప్రత్యేకంగా కలిసి గంటపాటు చర్చించారు.తేమశాతం సడలింపు,ధరల పెంపు డిమాండ్ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,దీర్ఘకాల నైరుతి వానా కాలం మరియు తుఫానుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులలో గరిష్టంగా 23వరకు తేమ ఉంటుందని మంత్రి వివరించారు.పత్తిలో కూడా తేమ శాతం పెరిగిందని,అయితే ప్రస్తుత నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్దేశించిన 812 శాతం తేమ ఎఫ్ఏక్యూ పాటించడం అసాధ్యమని స్పష్టం చేశారు.రైతులు నష్టపోకుండా ఉండేందుకు తేమ శాతాన్ని తక్షణమే 14 శాతం వరకు సడలించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా,వ్యవసాయ సాగు పెట్టుబడులకు అనుగుణంగా కనీస మద్దతు ధరను కూడా సవరించాలని ఆయన కోరారు.కొనుగోలు కేంద్రాల విస్తరణ,ప్రత్యేక ప్యాకేజీ అన్ని పత్తిపండించే జిల్లాల్లో సీసీఐ కొనుగోలుకేంద్రాలను విస్తరించి,ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ నుండి రైతులను కాపాడాలని మంత్రి సూచించారు.గులాబీ తెగులు సోకి,అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజీ అందించాలని,అలాగే పసుపురంగు వచ్చిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని కోరారు.గత సీజన్లలో సేకరించిన పత్తికి సంబంధించి రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనేవిడుదలచేయాలని డిమాండ్‌చేశారు.మంత్రి వెంటజడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కూడా ఉన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీసీఐ ఛైర్మన్ లలిత్ కుమార్ గుప్తా,కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఏరో ఇంజిను రాజధానిగా తెలంగాణ



**హైదరాబాద్,అక్టోబర్29:** 2030 నాటికి తెలంగాణను దేశ ఏరోఇంజిన్ రాజధానిగా తీర్చిదిద్దాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపేర్కొన్నారు.ఈ లక్ష్య సాధనకు అంతర్జాతీయ,జాతీయ దిగ్గజ ఏరోసంస్థలు రాష్ట్రంలోకొత్తగా పెట్టుబడులు పెట్టేలా సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు.టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మరియు సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ సంయుక్తంగా రూ.425కోట్ల పెట్టుబడితోఆదిభటల్లో ఏర్పాటు చేసిన ఏరో ఇంజిన్ రోటేటివ్ కాంపోనెంట్స్ న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని మంత్రి మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించారు.ఏరోస్పేస్ రంగంలో అద్భుత వృద్ధి తెలంగాణను గ్లోబల్ ఏరోస్పేస్ డిఫెన్స్ స్పేస్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను మంత్రి ఈ సందర్భంగా వివరించారు.హైదరాబాద్ అంటే కేవలం సిటీఆఫ్‌పెరల్స్ మాత్రమేకాదని,ప్రొపల్షన్, ప్రెసిషన్,ప్రోగ్రెస్ నగరంగా మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారుఏరోస్పేస్, రక్షణరంగాల ఎగుమతులు 2023-24లో 15,900 కోట్లు ఉండగా,2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి 9 నెలల్లోనే 30,742 కోట్లకు పెరిగాయని తెలిపారు. ఈ వృద్ధి రేటు తమ ప్రభుత్వ హయాంలో ఈ రంగం సాధించిన ప్రగతికిని దర్శనమన్నారు.ఫెసిలిట ప్రయోజనాలు,పెట్టుబడులకు ఆహ్వానం ఈ న్యూ >>2

## ఈరోజు బంగారం ధరలో భారీ మార్పు!



**న్యూఢిల్లీ, అక్టోబర్29:**ఇవాళ్టి బంగారం ధరలు : చెన్నై,ముంబై,ఢిల్లీ,హైదరాబాద్,కోల్‌కతా వంటి ప్రధాననగరాల్లో 18,22,24 క్యారెట్ల బంగారం ధరల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. ఈరోజు,అక్టోబర్ 29న, 24 క్యారెట్ బంగారం ధర గ్రాముకు12,158గా ఉంది.29/10/25 )22 క్యారెట్ బంగారం గ్రాముకు11,145గా,18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,119గా ట్రేడ్ అవుతోంది.గత కొద్దిరోజులుగా దేశీయమార్కెట్లో బంగారం ధరలు గణనీయమైన మార్పులను చూపుతున్నాయి.దీపావళి వేడుకల ముందు బంగారంధరలు గరిష్టస్థాయికి చేరుకున్నప్పటికీ, అనంతరం వరుసగా కొన్నిరోజుల పాటు పడిపోయాయి.అయితే,ఈరోజు బుధవారం (అక్టోబర్ 29) నుంచి ధరలు మళ్లీ స్వల్పంగా పెరుగుదల చూపిస్తున్నాయి.24 క్యారెట్ బంగారం సాధారణంగా పెట్టుబడుల కోసం ఉపయోగిస్తారు, ఎందుకంటే ఇది శుద్ధమైన బంగారంగా పరిగణించబడుతుంది.22 క్యారెట్ మరియు 18క్యారెట్ బంగారం మాత్రం ప్రధానంగా ఆభరణాల తయారీలో వినియోగిస్తారు.మొత్తం మీద,ఈరోజు అన్ని నగరాల్లో బంగారం ధరల్లోస్వల్ప పెరుగుదల కనిపిస్తోంది.దీని వలన బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది సరైన సమయంగా మారింది.

## ప్రపంచాన్ని కుదిపేసిన భారీ డేటా లీక్



**న్యూఢిల్లీ, అక్టోబర్29:**ప్రపంచవ్యాప్తంగా మరోసారి సైబర్‌సెక్యూరిటీ కలవర పెడుతోంది. ఆస్ట్రేలియా సైబర్ సెక్యూరిటీ నిపుణుడు ట్రాయ్ హంట్ ప్రకారం,తాజాగా జరిగిన భారీ డేటా ఉల్లంఘనలో 183 మిలియన్లకు పైగా ఈమెయిల్ పాస్‌వర్డ్‌లు లీక్ అయినట్లు ధృవీకరించారు.వీటిలో వంటి ఖాతాల వివరాలు కూడా ఉన్నాయని వెల్లడించారు.ఈ డేటా మాల్‌వేర్ ద్వారా దొంగిలించబడిందని, హ్యాకర్లు సుమారు 3.5 టెరాబైట్ల డేటాను (875 బీడీ సినిమాల సమానం) సేకరించారని ట్రాయ్ వివరించారు. దాంతో అనేక మంది వినియోగదారుల లాగిన్ వివరాలు,పాస్‌వర్డ్‌లు, మరియు వ్యక్తిగత సమాచారాలు బహిర్గతమయ్యే ప్రమాదం>>2

## తిరుమలపై "మొంథా" తుఫాన్ ప్రభావం



**తిరుమల,అక్టోబర్29:**కూలిన భారీ చెట్టు,కారు ధ్వంసం-ఎడతెరపిలేకుండా కురుస్తున్న వాన తిరుమల :తిరుమల పై తీవ్రంగా చూపుతోంది.మంగళవారం ఉదయం నుండి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు తిరుమల బాలాజీనగర్లో భారీ వృక్షం కూలింది.ఆ సమయంలో దాని క్రింద పార్కుచేసిన కారుపై పడటంతో ధ్వంసమైంది.అదే ప్రాంతంలో భక్తులు,స్థానికులు కూడా లేకపోవడంతో పెద్దప్రమాదంతప్పింది.కూలిన చెట్టును టిటిడి అటవీశాఖ అధికారులు గంటలోపే తొలగించారు.ఇటీవల వరుసగా కురుస్తున్న భారీవర్షాలకు తిరుమల జలమయంగా మారింది.కొండపై ఐదు ప్రధాన జలాశయాలు నిండు కుండలను తలపిస్తున్నాయి.మంగళవారం ఉదయం నుండి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. ఓ వైపు ఎడతెరపిలేని వర్షం మరోవైపు విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.భారీగా కురుస్తున్న వానలతో వాతావరణం మారి చలి తీవ్రత పెరిగింది.దీంతో చిన్నపిల్లలు,వృద్ధులు చలికి వణుకుతున్నారు. మంగళవారం ఉదయం కూడా భారీ వర్షం కురవడంతో భక్తులు ఆలయం లోపలకు శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వర్షంలో తడిసి లడ్డూవితరణశాలకు చేరుకోవాల్సి వస్తోంది.భారీవర్షాలకారణంగా తిరుమల ఘాట్రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని,వాహనదారులు,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడివిజిలెన్స్ హెచ్చరిస్తున్నారు.భారీవర్షాలు పడుతుండటంతో ఆలయంవెలుపలకు వచ్చినభక్తులుతలదాచుకునేందుకు షెడ్లవద్దకు పరుగులు తీస్తున్నారు.భారీ వర్షాలకు భక్తులు జాగ్రత్తలు పాటించాలని టిటిడి విజప్తి చేస్తోంది. వర్షం తగ్గుముఖం పట్టేవరకు భక్తులు తిరుమలలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరుతున్నారు.తిరుమల నుండితిరుపతికి వెళ్ళే,తిరుగు ప్రయాణమయ్యే భక్తులుఇబ్బందులు పడుతున్నారు.వరుసగా కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి జలపాతాలు జోరున పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్నాయి.తిరుమలకొండలను తెల్లటిపొగమంచు కమ్మేసి ఆహ్లాదకరంగాఊటీనితలపింపజేస్తోంది.

## సహాయ చర్యలపై ముందస్తు ఏర్పాట్లు: మంత్రి లోకేష్



**విజయవాడ,అక్టోబర్29:** తుపాను తీరం దాటిన తర్వాత పునరుద్ధరణ కార్యక్రమాలు చాలాకీలకం.ముఖ్యంగా విద్యుత్ శాఖకు సంబంధించి11,347 స్తంభాలు,1210ట్రాన్స్ ఫార్మర్లు రెడీచేశాం.సైక్లోన్ డైరెక్షన్‌ను బట్టి సేవలందించేందుకు 772 రిస్టోరేషన్ టీమ్స్ ను కూడా సిద్ధంగా ఉంచాం.ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఆర్అండ్‌బి శాఖకు సంబంధించి 7,289 జేసీబీ,క్రేన్స్ ,వాహనాలు సిద్ధంగా ఉంచాం.ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో పక్కాగా చర్యలు చేపట్టి 1,037 డీజిల్ జనరేటర్లను ఆయా ప్రాంతాలకు పంపించాం.ఎయిర్ టెల్,జియో,ఇతర సర్వీసు ప్రొవైడర్లు సెల్ ఫోన్ టవర్లకు అవసరమైన డీజిసెట్లు సిద్ధం చేశారు,డీజిల్ కూడా అందుబాటులో ఉంచాం. రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం: డ్రోన్స్ ,లోలెవల్ ఫ్లయింగ్ వెహికల్స్‌తో పంట నష్టం,ఇళ్లు,ఆస్తి నష్టంపై రియల్ టైమ్ ట్రాకింగ్ పెట్టి యుద్ధ ప్రాతిపదికన సహాయ,పునరావాస చర్యలు ప్రారంభిస్తాం తీరం దాటాక కూడా భారీవర్షాలు కురిసేఅవకాశం ఉంది.ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిందిగా విజ్ఞప్తిచేస్తున్నాం.గోపాలపురం ఎమ్మెల్యే ఎర్రకాలువ సమస్య ఉందన్నారు.వెంటనే తగుచర్యలు చేపట్టాం.తుపాను తీరందాటాక క్షేత్రస్థాయిలోగ్రామాలు,పంటపొలాలకు వెళ్లిసహాయ,పునరావాస చర్యల్లో పాల్గొనాల్సిందిగా ప్రజా ప్రతినిధులకు సూచించాం.ఇప్పుడుమా దృష్టిఅంతా ప్రజలను చైతన్యవంతం చేసి,అప్రమత్తం చేయడమే.ప్రభుత్వం ఈ నెల 23 నుంచే అప్రమత్తంగా ఉంది.ముఖ్యమంత్రి గారు ఇప్పటికి 12సారు సమీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు,ఎంపీలు ప్రజాప్రతినిధులంతా ఫీల్డ్ లోనే ఉన్నారన్నారు.

## వేతన పరిమితి పెంపు ప్రతిపాదన - ఉద్యోగులకు శుభవార్త!




**న్యూఢిల్లీ, అక్టోబర్29:**ఉద్యోగులు,కార్మికులకు సంబంధించిన ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నుంచి శుభవార్త రానుంది.ప్రస్తుతం పరిధిలోకి ప్రతి నెల బేసిక్ వేతనం 15,000 లోపు ఉన్న ఉద్యోగులు,కార్మికులు మాత్రమే వస్తున్నారు.వీరికి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ మరియు ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ వర్తిస్తాయి.తాజా సమాచారం ప్రకారం,ఈ వేతన పరిమితిని 15,000 నుంచి 25,000కు పెంచే ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నాయి.వచ్చే సెంట్రల్ బోర్డు మీటింగ్‌లో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని జాతీయ మీడియా వెల్లడించింది.వేతన పరిమితి పెరిగితే,మరిన్ని ప్రైవేట్ ఉద్యోగులుపరిధిలోకి వస్తారు.దీంతో వారికి భవిష్యత్ భద్రత, పెన్షన్ ప్రయోజనాలు విస్తరించే అవకాశం ఉంటుంది.ఇది కార్మికులసామాజిక భద్రతా వ్యవస్థకు పెద్ద ఊతమని నిపుణులు చెబుతున్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో మొంథా తుఫాన్ బీభత్సం

>> బయటకు రాకుండా ఉండాలని,తీరప్రాంత మత్స్యకారులు సముద్ర యాత్రలను నివారించాలని అధికారులు సూచించారు.తుఫాన్ బీభత్సం కారణంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు స్థానిక అధికారులను సంప్రదించాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలు విజ్ఞప్తి చేశాయి.

## బంగారం రేట్లు క్షీణించాయి ఇప్పుడు కొనాలా, ఆగాలా?

>> అంతర్జాతీయ మార్కెట్ రేట్లు ఇంపోర్ట్ డ్యూటీలు మరియు పన్నులు డాలర్ విలువలో మార్పులు భారతదేశంలో బంగారం కేవలం ఆర్థిక ఆస్తిమాత్రమే కాకుండా సంస్కృతిలో భాగంకూడా.వివాహాలు, పండుగలు వంటి సందర్భాల్లో బంగారం కొనుగోలు ప్రాముఖ్యం సంతరించుకుంటుంది.మార్కెట్ పరిస్థితులు తరచుగా మారుతుంటాయి కాబట్టి, కొనుగోలుదారులు మరియు ఇన్వెస్టర్లు రోజువారీ రేట్లను తెలుసుకుంటూ నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

## ఏరో ఇంజిను రాజధానిగా తెలంగాణ

>> మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీలో ఎయిర్‌బస్,బోయింగ్ సంస్థలు లీప్ ఇంజిన్ల తయారీలో వినియోగించేబేరింగ్ హౌసింగ్,లోప్రెషర్ టర్బైన్ షాఫ్ట్ వంటి కాంపోనెంట్లు తయారవుతాయి.ఫలితంగా తెలంగాణబ్రాండ్ విశ్వవ్యాప్తమవ్వడంతో పాటు కొత్తగా 500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు.విమాన ప్రయాణ భవిష్యత్తును నిర్మించాలనుకుంటే, దానిని తెలంగాణలో నిర్మించండి'అని ఈ వేదికగా అంతర్జాతీయ దిగ్గజ ఏరో సంస్థలకు మంత్రి పిలుపునిచ్చారు.ఇంజిన్స్,కాంపోనెంట్స్,ఎమ్మార్వో, స్పేస్, డ్రోన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆయన ఆహ్వానించారు.

## ప్రపంచాన్ని కుదిపేసిన భారీ డేటా లీక్

>> ఉందని చెప్పారు.ట్రాయ్ హంట్ నిర్వహిస్తున్న వెబ్‌సైట్ ద్వారా వినియోగదారులు తమ ఈమెయిల్ ఖాతాలు లీక్ అయ్యాయో లేదో తనిఖీ చేసుకోవచ్చని,లీక్ అయినట్లయితే వెంటనే పాస్‌వర్డ్‌లు మార్చుకోవాలని,రెండు దశల భద్రత (2నీతి) ప్రారంభించాలని సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి సైబర్ దాడులను నివారించేందుకు పాస్‌వర్డ్‌లను తరచూ మార్చడం,అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకపోవడం,మరియు యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించడం అవసరం అని నిపుణులు చెబుతున్నారు.

## తాగుడుకు దూరమవుతున్న యువత. మంచి పరిణామమే.



**న్యూఢిల్లీ, అక్టోబర్29:** మత్తుపదార్థాలు ఆరోగ్యానికి హానికరమని అందరికీ తెలుసు.కానీ స్నేహితుల ప్రోద్బలమో, అదొక న్యూట్రెండ్ అనుకుని చాలామంది వీటికి బానిసలుగా మారుతున్నారు. మద్యం.ఈ వ్యసనం వల్ల ఎన్ని కుటుంబాలు పతనమవుతున్నాయో మనకు తెలియనిది కాదు.మద్యం అమ్మకూడదని,మద్యాన్ని నిషేధించాలని గతంలో మహిళలు ఎన్నో ఉద్యమాలు చేశారు.సంవత్సరాలుగా వీటిని వ్యతిరేకిస్తూ వచ్చారు.ఎన్నో పోరాటాలు చేశారు.ప్రభుత్వాలు దిగొచ్చి,మద్యాన్ని నిషేధించిన సందర్భాలు కూడా ఉన్నాయి.కానీ పక్క రాష్ట్రాల నుంచి చాటుమాటుగా కొనుగోలు చేస్తుండడంతో ప్రభుత్వ ఆదాయం ఇతర రాష్ట్రాలు వెళ్తుండడం,ప్రభుత్వాలకు భారీగా ఆదాయం తగ్గడంతో మద్యాన్ని తిరిగి అమలు చేస్తున్నది.లేతవయసులోనే యువత మద్యానికి బానిసలుగా మారుతున్నారు. జీవితాన్ని ఛిద్రం చేసుకుంటున్నారు. అంతెందుకు ఇటీవల కర్నూల్ బస్ దగ్ధంలో 19మంది సజీవం సమాధి కావడానికి కారణం ఏమిటి? శివశంకర్ అనే యువకుడు మద్యం సేవించి, ద్విచక్రవాహనం నడిపి, ప్రమాదంలో మరణించారు. రోడ్డుపై బండి అలాగే ఉండిపోయింది. పలు వాహనాలు ఆ బండి చూస్తూ, పక్కనుంచి వెళ్లినా, కావేరీ ట్రావెల్ బస్స్ డ్రైవర్ నిరక్ష్యంగా బండిని లాక్కుంటూ వెళ్లడం బట్టి, బస్సు కాలిపోయింది. ఎన్నో కుటుంబాలు తాగుడు వల్ల భార్యాబిడ్డలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మారుతున్న యువత అయితే ఒక శుభపరిణామం ఏమిటో తెలుసా? ప్రపంచవ్యాప్తంగా యువతలో, ముఖ్యంగా జెనరేషన్‌జెడ్ (జెన్‌జెడ్)లో మద్యం తాగే అలవాటు గణనీయంగా తగ్గుతోంది. చట్టబద్ధంగా మద్యం తాగే వయసున్న ప్రతీముగ్గురు యువకుల్లో ఒకరు (36 శాతం) ఇప్పటివరకు ఆల్కహాల్ తీసుకోలేదని ఓ గ్లోబల్ రిపోర్ట్ వెల్లడించింది. ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ యూరోమానిటర్ ఇంటర్నేషనల్ విడుదల చేసిన ఈ నివేదిక, మారుతున్న యువత ఆలోచనా విధానాన్ని స్పష్టం చేస్తోంది.ఇది శుభపరిణామమే ఆరోగ్య సమస్యలకు దూరంగా.. ఆరోగ్యంగా ఉండాలనే కోరిక, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఎక్కువమంది (87 శాతం) మద్యానికి దూరంగా ఉంటున్నట్లు ఈ సర్వేలో తేలింది. డబ్బు ఆదా కూడా ఒక కారణమని (30శాతం), నిద్ర నాణ్యతను మెరుగు పర్చుకోవడం (25శాతం) వంటి కారణాలు కూడా ఈ మార్పునకు దోహదపడుతున్నాయి. 2020లో వారానికి ఒకసారైనా మద్యం తాగేవారు 23శాతం ఉండగా,2025 నాటికి ఆ సంఖ్య 17 శాతానికి పడిపోయింది. ప్రాచుర్యం పొందుతున్న జీబ్రా స్టైపింగ్ జీబ్రా స్ట్రైపింగ్ అనే కొత్త ట్రెండ్ యువతలో ప్రాచుర్యం పొందుతోంది.ఒకే చోటు కూర్చున్నప్పుడు ఒకసారి ఆల్కహాలిక్ డ్రింక్,మరోసారి నాన్‌ఆల్కహాలిక్‌డింక్‌తీసుకోవడాన్నిజీబ్రాస్ట్రైపింగ్‌గ్అంటారు.విధానం ద్వారామద్యం వినియోగాన్ని నియంత్రించుకుంటున్నారు.ఏదిఏమైనా ఇది శుభపరిణామమే అని చెప్పాలి.ఎందుకంటే ఒక్క చెడు వ్యసనం జీవితాన్ని,ఆర్థిక వనరులను నాశనం చేస్తుంది. అది ఒక్క కుటుంబానికే కాదు సమాజానికి కూడా కీడు చేస్తుంది అని యువత గుర్తిస్తే అదే పదికోట్లు.

## గుండె ఆరోగ్యానికి, జీర్ణక్రియకు, చర్మానికి ఆవాల ప్రయోజనాలు



**న్యూఢిల్లీ, అక్టోబర్29:** ఆవాలు మన వంటల్లో కీలకమైన భాగం.పప్పులు,కూరలు,పచ్చళ్ళు,ఆవకాయలు ఏదైనా వంటకానికైనా ఆవాల రుచిని ఊహించకపోవడం అసాధ్యం.రుచికి తోడు ఇవి ఆరోగ్యానికి అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి.ఆవాల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.ఇవి శరీరంలో గుడ్ కొలెస్ట్రాల్ పెంచి,ఇన్‌ఫ్లమేషన్ తగ్గిస్తాయి.దీంతో గుండె సంబంధిత వ్యాధులు తగ్గి,హృదయ ఆరోగ్యం మెరుగుపడుతుంది.అలాగే, ఆవపిండిలో ఉండే సెలీనియం అనే ఖనిజం శ్వాసకోశ సమస్యలు,ఉబ్బసం వంటి వ్యాధుల నివారణలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి,అజీర్ణం,ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి.పొటాషియం,కాల్షియం సమృద్ధిగా ఉండటం వల్ల ఎముకలు,కీళ్ళు బలంగా ఉంటాయి.ఆవపిండిని నియమితంగా తీసుకోవడం వల్ల దగ్గు,జలుబు వంటి సమస్యలకు ఉపశమనం లభిస్తుంది.చర్మం,జుట్టుకు కూడా ఆవాలు ఎంతో మేలు చేస్తాయి.ఆవాల్లోఉండే విటమిన్ చర్మం మెరిసేలా చేసి,ఏజింగ్ లక్షణాలు తగ్గిస్తాయి.ఇందులోని యాంటీ బాక్టీరియల్,యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మంపై మొటిమలు,ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి. ఆవనూనె వాడటం వల్ల గాయాలు త్వరగానయం అవుతాయి.ఇది సోరియాసిస్,రింగ్‌వార్మ్,ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల నివారణకు ఉపయోగకరంగా ఉంటుంది.రోజువారీఆహారంలో ఆవపొడి లేదా గింజలు చేర్చుకోవచ్చు.అలాగే,ఆవనూనెను కూరగాయల వేపుడు,చేపల వంటకాలు లేదా సలాడ్‌లలో వాడడం ద్వారా రుచి మరియు ఆరోగ్యం రెండూ పొందవచ్చు.పచ్చళ్ళు, కూరలు, చారు.. ఇలా ఏ వంటైనా వంటల్లో చాలా మంది ఆవాలని వేస్తారు. వీటిని అలా అయినా వేస్తారు. లేదంటే ఆవాలని పిండిలా చేసి దాన్నైనా వాడతారు. దీనికి కారణం.. రుచి మాత్రమే కాదు. ఆవాల్లోని గొప్ప గుణాలు. వీటిని తీసుకోవడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి. ఆవాల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల బీపి కంట్రోల్ అవుతుంది. అంతేకాకుండా శరీరంలో గుడ్ కొలస్ట్రాల్ పెరుగుతుంది. వీటన్నింటి కారణంగా ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం కూడా మెరుగవుతుంది.ఆవాలు తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిని తగ్గించడంలో ఆవాలు ముందుంటాయి. అందుకే, రెగ్యులర్‌గా ఆవాలని తీసుకుంటే దగ్గు, జలుబు వంటి సమస్యలున్నా దూరం పెట్టొచ్చు.

## తీర రాష్ట్రాలపై కేంద్రం ఫోకస్.. సాయంపై హామీ



**విజయవాడ, అక్టోబర్29:** మొంథా తుపానుతో తూర్పుతీర రాష్ట్రాలపై కేంద్రం ఫోకస్ పెట్టింది.కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాక దీనిపై సమీక్ష నిర్వహించింది.ఆంధ్రప్రదేశ్,ఒడిశా,తమిళనాడు రాష్ట్రాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది.మరోవైపు ఒడిశాకు ఎలాంటి ప్రమాదం లేదని,ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝు తెలిపారు.అత్యవసర వైద్యసేవలు సమర్థవంతంగా అందించేందుకు కేంద్రం పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపింది.ఈ మేరకు ఆరోగ్యమంత్రిత్వశాఖ ఎక్స్ లో పోస్ట్ చేసింది.పలుచోట్ల విరిగిపడిన కొండచరియలు నిరంతర వర్షాల కారణంగా కొన్నిచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని గజపతి జిల్లా కలెక్టర్ మధుమిత తెలిపారు.ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం.ఆంధ్రప్రదేశ్లో కాకినాడ, కళింగపట్నం మధ్య మొంథా తుపాను తీరం దాటినట్లు వెల్లడించింది.దీని ప్రభావంతో రాగల 24గంటల్లో ఏపీ,తెలంగాణ,ఒడిశా,తమిళనాడు,కేరళ,కర్ణాటక రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈదురుగాలులు కూడా బలంగా వీస్తున్నాయి.మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు చేశారు.ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని అధికారులు ప్రకటిస్తున్నారు.తెలంగాణ పరిధిలో జీహెచ్ఎంసి వారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు రావద్దని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే మూడురోజులు పాఠశాల, కళాశాలలకు సెలవును మంజూరు చేసింది.

## ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించిన ట్రంప్



**వాషింగ్టన్, అక్టోబర్25:** భారతదేశం,అమెరికా మధ్య చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరగనున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం స్పష్టం చేశారు.తన ఆసియా పర్యటనలో చివరిగా దక్షిణ కొరియాలో ఉన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ట్రంప్ తాజా ప్రకటనతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందం ఖరారవడం ఇక లాంఛనమేనని తెలుస్తోంది.టారిఫ్‌ల తగ్గింపు, మోదీపై ప్రశంసలు రష్యాఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం,ఇరు దేశాల మధ్య టారిఫ్‌లకు సంబంధించిన వివాదాల కారణంగా చర్చలు ముందుకు సాగలేదు.ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ.నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య గొప్ప సంబంధం ఉంది'అని పేర్కొన్నారు.భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికి అంగీకరించడంతో,భారత వస్తువులపై విధిస్తున్న 50 శాతం టారిఫ్‌ను 16 శాతానికి తగ్గించడానికి అమెరికా ఒప్పుకున్నట్లు గతవారం వార్తలు వచ్చాయి.ఈ ఒప్పందంలో భాగంగా జన్యుమార్పిడి చేయని అమెరికన్ మొక్కజొన్న,సోయామీల్ దిగుమతులను పెంచేందుకు భారత్ అంగీకరించే అవకాశం ఉంది.కాల్పుల విరమణ ఘనత తనదే: ట్రంప్ వాదన ఈ సందర్భంగా ట్రంప్, భారత్‌పాకిస్థాన్ మధ్య మే 10న జరిగిన కాల్పుల విరమణ ఘనతను మరోసారి తన ఖాతాలో వేసుకున్నారు.అయితే,ట్రంప్ వాదనలను భారత్ ఇప్పటికే పలుమార్లు ఖండించింది.'ఆ రెండు అణు దేశాలు తీవ్రంగా ఘర్షణ పడుతున్నాయి.నేను ప్రధాని మోదీకి ఫోన్ చేసి, 'మీరు పాకిస్థాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే, మేం మీతో వాణిజ్య ఒప్పందం చేసుకోలేం' అని చెప్పాను. ప్రధాని మోదీ చూడటానికి చాలా మంచి వ్యక్తి,కానీ ఆయన చాలా కఠినుడు. నేను ఫోన్ చేసిన రెండు రోజులకే వారు యుద్ధం ఆపారు'అని ట్రంప్ పేర్కొన్నారు.

## బ్రెజిల్‌లో భారీ ఆపరేషన్ - 60 మంది గ్యాంగ్ సభ్యుల హతం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** బ్రెజిల్‌లోని రియో డి జెనీరోలో డ్రగ్ ట్రాఫికింగ్ గ్యాంగ్‌లపై భారీ ఆపరేషన్ జరిగింది.ఈ ఆపరేషన్‌లో 2,500 మంది పోలీసులు,సైనిక జవాన్లు పాల్గొన్నారు.దాదాపు 60 మంది అనుమానితులను కాల్చివేయగా,81మందిని అదుపులోకి తీసుకున్నారని అధికారులు వెల్లడించారు.ఈక్రమంలో నలుగురు పోలీసులు ప్రాణాలుకోల్పోయారు.భారీ ఎత్తున 93 రైఫిల్స్,500 కిలోల డ్రగ్స్,వాహనాలు,గ్యాంగ్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.ఆపరేషన్‌లో హెలికాప్టర్లు, ఆర్మర్డ్ వాహనాలు కూడా వినియోగించారు.ఈ ఘటనపై యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ ఆఫీస్ తీవ్రంగా స్పందించింది.పోలీస్ చర్యల్లో అధిక హింస చోటుచేసుకుందని పేర్కొంటూ,స్వతంత్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది.బ్రెజిల్‌లో ఇటీవలి కాలంలో డ్రగ్ మాఫియాల దాడులు,గ్యాంగ్ యుద్ధాలు పెరగడంతో ప్రభుత్వం ప్రత్యేక దళాలను రంగంలోకి దించింది.రియో ప్రాంతం డ్రగ్ అక్రమ రవాణాకు కేంద్రంగా మారడంతో భద్రతా దళాలు పెద్ద ఎత్తున ఆపరేషన్లు చేపడుతున్నాయి.

## ఒక్క టమాటా ఖరీదు రూ.75.. ఆదుకోవాలంటూ భారత్కు రెక్వస్ట్



**పాకిస్తాన్, అక్టోబర్29:** పాకిస్తాన్‌లో పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజలను తీవ్రంగా ఇబ్బందిపెడుతోంది. నిత్యావసర వస్తువుల ధరలు రికార్డుస్థాయికి చేరడంతో,దేశవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగాయి. ప్రస్తుతం టమాటా ధర కిలో రూ.600 చేరింది.అంటే 400శాతం కంటే ఎక్కువ పెరుగుదల.ఈ పెరుగుదల పాకిస్తాన్ ఆర్థికవ్యవస్థ దుస్థితిని,ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోంది.పార్లమెంట్ లో టమాటా రచ్చ పాకిస్తాన్ పార్లమెంటులో టమాటా రుణం అనే పదం పెద్ద చర్చకు దారితీసింది. ఒక ఎంపీ తన ప్రసంగంలో చేతిలో టమాటానుపట్టుకుని.ఈటమాటాను నేనుచాలా కష్టపడి తెచ్చుకున్నాను.దీని ధరరూ.75 అని చెప్పడం వీడియో రూపంలో వైరల్ అయింది. ఆ వ్యాఖ్యవ్యంగ్యంగా చేసినప్పటికీ అదిదేశప్రజల ఆర్థికపరిస్థితిని ప్రతిబింబించింది. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం ధరలను నియంత్రించడంలో విఫలమైంది అంటూ విమర్శించింది.స్తంభించిన వాణిజ్యం ఈనెల 11 నుండి పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు వద్ద జరిగిన ఘర్షణల పాయింట్లు మూసివేయడంతో కూరగాయల దిగుమతులు ఆగి పోయాయి. రాయిటర్స్ ప్రకారం.ఈ మూసివేత నల్ల రెండు దేశాలు రోజుకు సుమారు 1 మిలియన్ అమెరికన్ డాలర్లు నష్టపోతున్నాయి. సుమారు 5వేల కంటెనర్లు సరిహద్దు వద్ద ఇరుక్కుపోయాయి.వాటిలో చాలావాటి కూరగాయలు చెడిపోయాయి.భారీగా నష్టాలు పాకిస్తాన్‌ఆఫ్ఘన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఖాన్ జాన్ అలోకోజాయ్ మాట్లాడుతూ ప్రతిరోజూ 500 కంటెనర్లు ఎగుమతికి సిద్ధం ఉండేవి, కానీ ఇప్పుడు అవి వృథా అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు ఆయన.టమాటోతో పాటు వెల్లుల్లి కిలోరూ.400,అల్లం రూ.750, ఉల్లిపాయలు రూ.120,బఠానీలు రూ.500,బబెండకాయలు, క్యాప్సికమ్ రూ.300,క్యారెట్లురూ.200, నిమ్మకాయలు రూ.300గా పెరిగాయి.దీంతో నిరుపేదలు,మధ్యతరగతి ప్రజలకు వీటిని కొనుగోలు చేసేందుకు కష్టతరంగా మారింది.ప్రజలు కడుపునిండా మూడుపూటలు తినేందుకు కూడా నోచుకోవడం లేదు.

## మూడోసారి అధ్యక్షుడిగా కాలేను.. అందుకు చట్టం ఒప్పుకోదు: ట్రంప్



**వాషింగ్టన్, అక్టోబర్29:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముచ్చటగా మూడోసారి అధ్యక్షుడిగా కావాలనే తనకోరికను వెల్లడిస్తూనే అందుకు తమ దేశచట్టాలు ఒప్పుకోవని పేర్కొన్నారు.ట్రంప్2028లో మరోసారి అధ్యక్షుడిపై పరోక్షంగా వ్యాఖ్యానించారు.మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ చెప్పిన మాటలు పలు ఊహాగానాలకు తావునిచ్చాయి.ఉపాధ్యక్ష పదవికి అయితే కచ్చితంగా పోటీచేయనని చెబుతూనే మూడోసారి అధ్యక్ష పదవిని కొనసాగించడంపై మాత్రం మాట దాటవేశారు.అధ్యక్ష పదవికి మళ్లీ పోటీ చేసేఅవకాశం గురించి అడిగినప్పుడు తానుఅలా చేయాలనేఅనుకుంటున్నాని చెప్పుకొచ్చారు.తాను గెలవడానికి చాలాఅవకాశాలున్నాయని దానికి సంబంధించిన డేటా కూడా తన దగ్గర ఉందని ట్రంప్ పేర్కొన్నారు.కాబట్టి మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ చేయడాన్ని తాను తోసిపుచ్చలేనని చెప్పారు.తాజాగా ట్రంప్ అమెరికా చట్టం ప్రకారం తాను మూడోసారి దేశ అధ్యక్ష పదవికి పోటీ చేయడం కుదరదని అన్నారు.ఇది చాలా చెడ్డ విషయమని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు.ఎవ్వరికీ అమెరికా అధ్యక్షుడిగా మూడోటర్మ్ లభించదనే విషయం చట్టాల్లో స్పష్టంరాసి ఉందన్నారు. బుధవారం దక్షిణ కొరియాలో జరిగే ఏపీఈసీ సదస్సులో పాల్గొనేందుకు జపాన్ నుంచి బయలుదేరే క్రమంలో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ కామెంట్స్ చేశారు.తన తర్వాత ఎవరో క్లారిటీ ఇచ్చిన ట్రంప్‌అయితే ట్రంప్ ఈసందర్భంగా ఒక విషయాన్ని చెప్పారు.తన తర్వాత అధికార రిపబ్లికన్ పార్టీకి ఎవరు నాయకత్వం వహించే అవకాశం ఉదనే దానిపైన ఆయన క్లారిటీ ఇచ్చారు.ప్రస్తుతం అమెరికా విదేశాంగ మంత్రిగా ఉన్న మార్కోరూబియోతోపాటు ఉపాధ్యక్షుడిగా ఉన్నజేడీవాన్స్‌లకు ఆసామర్థ్యాలుఉన్నాయన్ని. వారిద్దరూ 2028 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కీలకంగా అభిప్రాయపడ్డారు.

## తుఫాన్ తో పలు రైళ్లు రద్దు

**హైదరాబాద్, అక్టోబర్28:** మొంథా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు కొనసాగుతున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) అప్రమత్తమైంది.తుఫాను తీరం దాటినప్పటికీ,దాని ప్రభావంవల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.భారీ వర్షాలు,వరదల కారణంగా ప్రయాణికుల భద్రత దృష్ట్యా పలు రైళ్లను రద్దు చేసింది.దక్షిణ మధ్య రైల్వే 127 రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు ప్రకటించింది.రద్దు, దారి మళ్లింపు వివరాలుమొంథా తుఫాను మరియు వరద పరిస్థితుల కారణంగా రద్దుచేసిన ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్‌లలో ఫలక్‌నుమా,ఈస్ట్‌కోస్ట్,గోదావరి,విశాఖ,నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. రద్దుతో పాటు,మరో 14 రైళ్లను దారి మళ్లించినట్లు ఎస్‌సీఆర్ వెల్లడించింది.రైళ్లు నిలిచిపోయిన ప్రాంతాలు: భారీ వర్షాలకారణంగా పలు రైల్వేస్టేషన్లలో రైళ్లు నిలిచిపోయాయి. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గుండ్రాతిమడుగులో కోణార్క్ ఎక్స్‌ప్రెస్, డోర్నకల్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయాయి.ఏపీలోని కృష్ణా జిల్లా కొండపల్లిలో సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది.అలాగే,ఏపీలోని పలు స్టేషన్లలో భారీ సంఖ్యలో గూడ్స్ రైళ్లు నిలిచిపోయాయి.రైల్వే సిబ్బందికి సూచనలు భారీ వర్షాలు,వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రైల్వే అధికారులు సిబ్బందికి సూచనలు చేశారు. డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో భారీగా వరదనీరు చేరడంతో అక్కడ ప్రత్యేక చర్యలు చేపట్టారు. భవిష్యత్తులోనూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సిబ్బందికి ఆదేశించారు.

## భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో ఉద్యోగాలు




**న్యూఢిల్లీ, అక్టోబర్29:** భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో ఉద్యోగావకాశాల కోసం చూస్తున్న వారికి శుభవార్త. ఘజియాబాద్ యూనిట్‌లో ఖాళీగా ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ట్రైనీ, టెక్నీషియన్-ది పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి రేపే చివరి తేదీ.ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుండగా,అర్హతగల అభ్యర్థులు చివరి నిమిషంలో సైట్ ట్రాఫిక్ కారణంగా ఇబ్బందులు పడకుండా వెంటనే అప్లై చేయాలని అధికారులు సూచిస్తున్నారు.ఈ నియామకాల ద్వారా మొత్తం 49 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. ఇంజినీరింగ్ అసిస్టెంట్ ట్రైనీ పోస్టులకు డిప్లొమా ఇన్ ఇంజినీరింగ్ అర్హత కలిగి ఉండాలి. టెక్నీషియన్-ది పోస్టులకు సర్టిఫికేట్,అలాగే సంబంధిత ట్రేడ్‌లో అనుభవం అవసరం.అదనంగా ఇంటర్ అర్హతగలఅభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.అభ్యర్థుల గరిష్ఠ వయసు 28ఏళ్లు. రిజర్వేషన్ గలవారికి ఏజ్‌లో సడలింపు ఉంది.షార్ట్ లిస్ట్,రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు.దరఖాస్తు ఫీజు రూ.590,లకు ఫీజులేదు.అధికారిక వెబ్‌సైట్ https://bdl-india.in/ ద్వారా దరఖాస్తు ఫారమ్‌ను నింపి సమర్పించాలి.

## స్నేహితులు మోసం..వేదన తట్టుకోలేక డాక్టర్ ఆత్మహత్యా

**కరీంనగర్, అక్టోబర్29:** కరీంనగర్ జిల్లా నగునూరులోని ప్రతిమ వైద్య కళాశాలలో అనస్థీషియా పీజీ రెండో సంవత్సరం చదువుతున్న ఎంపీటి శ్రీనివాస్ (42) తీవ్రమైన మానసిక ఆవేదనకు గురయ్యాడు.స్నేహితులు తీసుకున్న అప్పులు తిరిగి ఇవ్వకపోవడంతో ఆందోళన చెందాడు. వింజనూరి కరుణాకర్ రూ.1.50కోట్లు, కిరణ్, కవిత,వెంకటనరహరి ముగ్గురు కలిసి రూ.1.35 కోట్లబ్యాంకు రుణం,బంజేరుపల్లికి చెందిన కుమారస్వామిరూ.28లక్షలు అప్పుగాతీసుకున్నారు.అయితే ఎవరూ ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు.బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేక శ్రీనివాస్ తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు.బ్యాంకు అధికారులు అప్పు తీర్చాలంటూ ఒత్తిడి తేవగా,స్నేహితులు ఏం చేసుకుంటావో చేసుకో"అని బెదిరించినట్లు సమాచారం.స్నేహితులు రుణం తీర్చకపోవడంతో,శ్రీనివాస్ బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేని స్థితికి చేరుకున్నాడు.బ్యాంకు అధికారులు నిరంతరం అతనిపై ఒత్తిడి తెచ్చారు.ఈ రెండు ఒత్తిడుల మధ్య చిక్కుకున్న శ్రీనివాస్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. చివరకు అనుకోని అడుగు వేసిన అతను,ఇంట్లో ఎవరూ లేని సమయంలో అనస్థీషియా ఇంజక్షన్ను మోతాదుకు మించి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అపస్మారకస్థితిలో ఆసుపత్రికి తరలించినప్పటికీ, అతని నిరక్షించడం సాధ్యంకాలేదు.ఈసంఘటనపై పోలీసులు కేసునమోదు చేసి, శ్రీనివాస్ నుంచి అప్పు తీసుకున్న వ్యక్తులపై దర్యాప్తు చేస్తున్నారు.



## గుండె లోపాలతో పుట్టిన శిశువులకు క్యాన్సర్ ముప్పు ఎక్కువ?



**వాషింగ్టన్, అక్టోబర్29:** తాజా వైద్య పరిశోధన ప్రకారం, జన్మనుంచి గుండె లోపాలు ఉన్న శిశువుల్లో క్యాన్సర్‌వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ తాజాగా ప్రచురించిన అధ్యయనంలో వెల్లడించింది. పరిశోధన ప్రకారం, గుండె లోపాలున్న శిశువుల్లో 66ఎక్కువ క్యాన్సర్ కేసులు గుర్తించబడ్డాయి. ముఖ్యంగా రక్తనాళాలు లేదా గుండెకవాటాల లోపాలు ఉన్నవారిలో ఈ ప్రమాదం రెండింతలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. తల్లి జన్యు ప్రభావం కూడా కీలకం అలాగే, తల్లి జన్యు స్వభావం కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తల్లి జెనెటిక్ లోపాలు లేదా మార్పులు బిడ్డఆరోగ్యాన్ని ప్రభావితంచేసి, క్యాన్సర్ ముప్పును పెంచవచ్చని వారుసూచిస్తున్నారు. వైద్యనిపుణులు ఈ ఫలితాలను దృష్టిలో ఉంచుకొని, గుండె లోపాలతో పుట్టిన శిశువులను నిరంతరం వైద్య పర్యవేక్షణలో ఉంచడం అవసరమని సూచిస్తున్నారు. అలాగే తల్లులు గర్భధారణ సమయంలో ఆరోగ్యపరీక్షలు, జెనెటిక్ స్క్రీనింగ్‌లు చేయించుకోవడం అత్యంత ముఖ్యం అని సూచించారు.

## రెండు బ్యాంకుల విలీనం మరి ఉద్యోగుల పరిస్థితి?




**హైదరాబాద్, అక్టోబర్25:** ప్రభుత్వ రంగ బ్యాంకుల పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మరోసారి సన్నాహాలు చేస్తోంది. కొత్త ఏకీకరణ ప్రణాళికలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు బ్యాంక్ ఆఫ్ ఇండియా లను విలీనం చేయడానికి ప్రతిపాదన సిద్ధమవుతోంది. ఈ విలీనం పూర్తయితే, కొత్త బ్యాంక్ దాదాపు 25.67లక్షల కోట్ల ఆస్తులతో ఎస్‌బీఐ తర్వాత దేశంలో రెండవ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుగా అవతరిస్తుంది. ఈ బ్లూప్రింట్ 2026 27 ఆర్థిక సంవత్సరంలో దశలవారీగా అమలు కానుంది. విలీనం లక్ష్యం, ఇతర ప్రతిపాదనలు నివేదికల ప్రకారం, పెద్ద ఎత్తున పనిచేయగల, మూలధనాన్ని ఉత్తమంగా ఉపయోగించుకోగల, సాంకేతికత, కస్టమర్‌సేవలో ప్రైవేట్ బ్యాంకులతో పోటీ పడగల ప్రభుత్వరంగ బ్యాంకులను సృష్టించడం ఈ విలీనం ప్రధాన లక్ష్యం. ఈ మెగా కన్సాలిడేషన్ ప్లాన్‌లో యూబీఐ, బీఓఐ విలీనంతో పాటు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మరియు ఇండియన్ బ్యాంక్‌ల విలీనం కూడా ఉండవచ్చని నివేదిక పేర్కొంది. పంజాబ్, సింద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వంటి చిన్న బ్యాంకులను భవిష్యత్తులో ప్రైవేట్ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణకు సిద్ధం చేయడానికి కూడా ప్రణాళికలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఈ ప్రక్రియను 202627 ఆర్థిక సంవత్సరం నుంచి దశలవారీగా అమలు చేయాలని నిర్ణయించింది. ఖాతాదారుల, ఉద్యోగుల పరిస్థితి, సవాళ్లు ఖాతాదారులపై ప్రభావం: ఈ విలీనం మెరుగైన సాంకేతికత మరియు మెరుగైన సేవల రూపంలో కస్టమర్లకు ప్రయోజనంచే కూరుస్తుంది. అయితే, శాఖల హేతుబద్ధీకరణ జరిగితే స్థానిక స్థాయిలో కొన్ని శాఖలు మూసివేతకు గురయ్యేఅవకాశం ఉంది. ఉద్యోగులపై ప్రభావం: ఉద్యోగులకు ఈవిలీనం నిర్మాణాత్మక మార్పులు మరియు బదిలీల అవకాశాన్ని తీసుకురాగలదు. సవాళ్లు: ఇటువంటి విలీనాలు బ్యాంకింగ్ సంస్కృతి ఏకీకరణ, బ్రాంచ్ నెట్‌వర్క్‌లను అతివ్యాప్తి చేయడం, యూనియన్ సంబంధిత సమస్యలు వంటి అనేక సవాళ్లను కలిగిస్తాయి. అందువల్ల ప్రభుత్వం ఈ ప్రక్రియను క్రమంగా కొనసాగించడానికి మొగ్గు చూపుతుంది.

## జమైకాలో మెలిస్సా తుపాను విధ్వంసం

**జమైకా, అక్టోబర్29:** జమైకా ఆధునిక చరిత్రలో అత్యంత బలమైనదిగా చెబుతున్న మెలిస్సా తుపాను క్యూబా వైపు వెళుతోంది. తీరం దాటక ముందు గంటకు 297 కి.మీపైగా వేగంతో తీరాన్ని తాకిన తుపాను తీరం దాటిన తర్వాత 205కి.మీల వేగంతో కేటగిరీ 3స్థాయికితగ్గింది. మెలిస్సా తుపాను ప్రభావంతో జమైకాలోని కొన్ని ప్రాంతాల్లో 76సెంటీ మీటర్ల వర్షం కురవచ్చని అంచనా వేశారు. ఈదురుగాలులు ఎంత బలంగా ఉన్నాయంటే మీరు రోడ్డు మీద నిల్చోవడం కూడా కష్టంగా ఉంది అని జమైకాకు చెందిన ప్రజలు అంటున్నారు. అంతకుముందు మెలిస్సా తుపానును కేటగిరీ 5గా వర్గీకరించారు. కొన్నిగంటల్లో ఈతుపాను క్యూబానుతాకనుంది. తుపాను బాధితుల కోసం800 షెల్టర్లు జమైకాలో తుపాను బాధితుల కోసం 800 షెల్టర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. గత రాత్రి15వేలమంది షెల్టర్లకు వచ్చారని వెల్లడించారు. మెలిస్సా తుపాను కారణంగా క్యూబాలో 60 సెంటీమీటర్ల వర్షం కురుస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తుపాను బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని ఇక్కడి అధికారులు సూచిస్తున్నారు.

## భరత్ దూకుడుతో టైటాన్స్ విజయం
## పట్నా పైరేట్స్‌పై ఘన గెలుపు



**న్యూఢిల్లీ, అక్టోబర్29:** త్యాగరాజ్ ఇండోర్ స్టేడియంలో మంగళవారం రాత్రి జరిగిన ఎలిమినేటర్3లో తెలుగు టైటాన్స్ అద్భుతంగా పోరాడి పట్నా పైరేట్స్‌పై 4639 తేడాతో గెలిచి వారి విజయ పరంపరను ముగించారు. స్టార్ రైడర్ భరత్ హూడా ఒంటరి సైన్యంలా 23 పాయింట్లు సాధించి జట్టును ముందుకు నడిపాడు. ఈ విజయంతో టైటాన్స్ బుధవారం జరిగే క్వాలిఫయర్2లో సీజన్ 10 ఛాంపియన్లైన పుణేరి పల్టన్‌తో తలపడనున్నారు. పట్నా తరఫున యంగ్ రైడర్ అయాన్ లోహ్చబ్ మరోసారి అద్భుత ప్రదర్శనతో రికార్డు సృష్టించాడు. ఒకే సీజన్‌లో ఆరు మ్యాచ్‌లలో 20కి పైగా పాయింట్లు సాధించిన తొలి రైడర్‌గా నిలిచాడు. మొత్తం 316 రైడ్ పాయింట్లు సాధించి తన గత సీజన్ రికార్డు (184)ను బద్దలుకొట్టాడు. మ్యాచ్ ప్రారంభంలో రెండు జట్లు వేగంగా పాయింట్లు మార్పిడి చేసుకున్నాయి. తొలి ఆరు నిమిషాల్లోనే పట్నా పైరేట్స్ ఆధిపత్యం సాధించి తొలి ఆల్ అవుట్ను టైటాన్స్‌పై నమోదు చేశారు. కానీ భరత్ హూడా దూకుడుతో టైటాన్స్ తిరిగి పోరాడి, అజిత్ పవార్‌పై విజయవంతమైన రైడ్‌తో అయాన్ 300 రైడ్ పాయింట్లు మార్క్‌ను దాటాడు. మొదటి సగం చివర్లో శుభం షిండే అద్భుతమైన టాకిల్, చేతన్ సాహూ టచ్ పాయింట్లతో టైటాన్స్ పట్నాను ఆల్ అవుట్ చేసి 2220 ఆధిక్యంలోకి వచ్చారు. రెండో సగంలో భరత్ తన సూపర్ 10 పూర్తి చేసి పట్నాపై రెండో ఆల్ అవుట్ను నమోదు చేశాడు. దీంతో టైటాన్స్ ఆధిక్యం 10 పాయింట్లకు పెరిగింది. పట్నా తరఫున అయాన్, నవదీప్ మాత్రమే పోరాడినా ఇతర ఆటగాళ్లు పెద్దగా సహకరించలేదు. అయాన్ తన సూపర్ 10 పూర్తి చేసి జట్టును తిరిగి మ్యాచ్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నించినా, భరత్ ప్రతి సందర్భంలో సమాధానం ఇచ్చాడు. చివరి నిమిషాల్లో భరత్ సూపర్ రైడ్‌తో జట్టుకు కీలకమైన ఆధిక్యం ఇచ్చి విజయాన్ని ఖాయం చేశాడు. ఈ విజయంతో తెలుగు టైటాన్స్ పట్నా పైరేట్స్‌ను ఐదుపాయింట్ల తేడాతో ఓడించివారి ఎనిమిదిమ్యాచ్‌ల విజయపరంపరను ఆపి, ఫైనల్‌కు చేరే దిశగామరో అడుగు ముందేసింది.

## హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనున్న మహేశ్ బాబు మేనకోడలు



**టాలీవుడ్, అక్టోబర్29:** తెలుగు సినీ పరిశ్రమలో ఘట్టమనేని కుటుంబం తెలుగు ప్రేక్షకులకు ఎన్నో మధురమైన సినిమాలు, అనేక చిరస్మరణీయమైన పాత్రలను అందించింది. నటశేఖర కృష్ణ నుంచి సూపర్‌స్టార్ మహేశ్ బాబు వరకు ఘట్టమనేని కుటుంబం, సినిమా ప్రపంచంలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకుంది. ఇప్పుడు అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఘట్టమనేని కుటుంబం నుంచి మూడో తరం వారసురాలు వెండితెరలో అడుగు పెట్టబోతున్నారు. సూపర్‌స్టార్ కృష్ణ మనవరాలు, ఆయన కుమార్తె మంజుల ఘట్టమనేని, సినీ నటుడుదర్శకుడు సంజయ్ స్వరూప్‌ల కుమార్తె జాన్వి స్వరూప్ ఘట్టమనేని హీరోయిన్‌గా పరిచయం కానున్న వార్త సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఇప్పటికే విడుదల చేసిన ఆమె ఫొటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. పసుపు రంగు టాప్, ఆకుపచ్చ ప్యాంట్‌తో ఉన్న ఫొటోలో జాన్విలుక్ ఫ్రెష్‌గా, ఆకట్టుకునేలా ఉంది. జాన్వికి నటన కొత్తేమీ కాదు. 2018లో తన తల్లి మంజుల దర్శకత్వం వహించిన ˘మనసుకు నచ్చింది̧ చిత్రంలో జాన్వి ఓ చిన్న పాత్రలో కనిపించారు. అయితే, ఈసారి పూర్తిస్థాయి హీరోయిన్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. తాత, మామయ్యల బాటలో నటిగా రాణించాలని వస్తున్న జాన్వి తొలి సినిమా వివరాలు, దర్శకుడు, హీరో వంటి ఇతర విశేషాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## తొలి టి20 ఈరోజు - టీమిండియా ఆధిపత్యానికి కొత్త పరీక్ష




**న్యూఢిల్లీ, అక్టోబర్29:** భారత్ మరియుఆస్ట్రేలియా జట్లమధ్య తొలిటీ 20పోరు ఈరోజు మధ్యాహ్నం1.45 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌తో రెండు జట్ల మధ్య చిన్న ఫార్మాట్ సిరీస్‌కు శ్రీకారం చుడుతుంది. టీ20ల్లోఇప్పటివరకు భారత్‌కు ఆస్ట్రేలియాపై ఆధిక్యమే ఉంది. కంగారూల గడ్డపై భారత్ టీ20 సిరీస్ కోల్పోయిన సందర్భం లేదు. 2012లో సిరీస్ 1-1తో సమమైంది. 2016లో భారత్ 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. 2018లో మళ్లీ 1-1తో సిరీస్ డ్రా అయింది. 2020లో భారత్ 2-1 తేడాతో సిరీస్ విజయం సాధించింది. ఇక ఇరుజట్ల మధ్య జరిగిన చివరి 8 టీ20లలో భారత్ 7 విజయాలు సాధించడం విశేషం. ఈ నేపథ్యంలో ఈరోజు మ్యాచ్‌పై అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. కంగారూల హోంగ్రౌండ్‌లో ఈ సారి కూడా భారత్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందా, లేక ఆస్ట్రేలియా సవాల్ విసురుతుందా అన్నది చూడాలి.

## సెంట్రల్ కాంట్రాక్ట్‌పై సంతకానికి నిరాకరించిన రిజ్వాన్



**పాకిస్థాన్, అక్టోబర్29:** పాకిస్థాన్ క్రికెట్‌లో మళ్లీ అంతర్గత కలహాలు రేగాయి. స్టార్ వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కొత్తగా అందించిన సెంట్రల్ కాంట్రాక్ట్‌పై సంతకం చేసేందుకు నిరాకరించడం దేశ క్రికెట్ వర్గాల్లో పెద్ద సంచలనంగా మారింది. పీటీఐ వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం 30 మంది ఆటగాళ్లు ఈ కొత్త ఒప్పందాలపై సంతకం చేసినప్పటికీ, రిజ్వాన్ మాత్రం ఇప్పటి వరకు సంతకం చేయలేదు. ఈ నిర్ణయంతో పీసీబీలో ఆందోళన నెలకొంది. తనను వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించడం, టీ20 జట్టులో చోటు కల్పించకపోవడం, అలాగే కాంట్రాక్ట్ కేటగిరీలో మార్పులు చేయడం వంటి కారణాలతో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల పీసీబీ సెంట్రల్ కాంట్రాక్టుల వ్యవస్థలో కీలక మార్పులు చేసింది. గతంలో బాబర్ ఆజమ్, షాహీన్ అఫ్రిది, రిజ్వాన్ వంటి స్టార్ ఆటగాళ్ల కోసం ప్రత్యేకించిన కేటగిరీ ఎను పూర్తిగా రద్దు చేసింది. సీనియర్ త్రయం సహా మొత్తం పది మంది ఆటగాళ్లను కేటగిరీ బీలో చేర్చింది. కేటగిరీలో తనను తగ్గించడంతో పాటు గత ఏడాది కాలంగా జట్టు ప్రదర్శన పట్ల బోర్డు తీవ్ర అసంతృప్తితో ఉందని చెప్పడానికే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ మార్పు తన గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని రిజ్వాన్ భావిస్తున్నాడు. కేటగిరీలో తనను తగ్గించడంతో పాటు, వన్డే కెప్టెన్‌గా ఉన్నపళంగా తొలగించడం ఆయనను తీవ్రంగా బాధించింది.

## సినీ కార్మికుల సంక్షేమానికి రూ.10 కోట్ల నిధి



**టాలీవుడ్, అక్టోబర్29:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికలో సినీ పరిశ్రమకు ప్రత్యేకమైన స్థానం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిస్పష్టం చేశారు. సినీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం యూసుఫ్‌గూడలో నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సినీ కార్మికులకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సినీ కార్మికులకు వరాలు, చారిత్రక నేపథ్యం తెలుగు సినీపరిశ్రమను మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడంలో దివంగత నేత మర్రి చెన్నారెడ్డి విశేష కృషి చేశారని, అప్పట్లో ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ లాంటి నటులు సహకరించారని సీఎం గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మణికొండలో తన పది ఎకరాల సొంత స్థలాన్ని విరాళంగా ఇచ్చి చిత్రపురి కాలనీ ఏర్పాటుకు కృషి చేశారని కొనియాడారు. రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడే సినీ కార్మికుల కష్టం తనకు తెలుసని, తన కళ్లు అధికారంతో మూసుకుపోలేదని తెలిపారు. నిధులు, రిజర్వేషన్లు:సినీ కార్మికుల సంక్షేమానికి 10 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నిర్మాతలు సినిమా నుంచి వచ్చే ఆదాయంలో 20 శాతం వాటా ఇవ్వాలని, ఇకపై సినిమా టికెట్లపై ధరలు పెంచితే, అందులో 20 శాతం సినీ కార్మికులకు ఇచ్చేలా జీవో ఇస్తామని ప్రకటించారు. విద్య, వైద్యం: కృష్ణానగర్‌లో స్థలం చూసి, నర్సరీ నుంచి 12వ తరగతి వరకు సినీ కార్మికుల పిల్లలకు పాఠశాల ఏర్పాటు చేసి చదువు చెప్పించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. అవార్డులు, అభివృద్ధి: పదేళ్లుగా నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాగాయకుడు గద్దర్ పేరుతో అందిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలనేది తమ కోరికని, ఐటీ, ఫార్మా తరహాలోనే సినీ పరిశ్రమకు ప్రత్యేక చాప్టర్ ఉంటుందని చెప్పారు. చిత్రపురి కాలనీ వివాదం, కొత్త నియామకం తెలంగాణ రైజింగ్ 2047లో సినీ పరిశ్రమ అండగా ఉంటే హాలీవుడ్‌ను ఇక్కడికి తీసుకొచ్చే బాధ్యత తనదేనని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వానికి, సినీ పరిశ్రమకు వారధిగా ఉండేందుకు ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా దిల్ రాజును నియమించినట్లు తెలిపారు. మరోవైపు, చిత్రపురి కాలనీలో అనేక అక్రమాలు జరిగాయని, విచారించి చర్యలు తీసుకోవాలంటూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రాంగణం ఎదుట ఆందోళన నిర్వహించారు. పోలీసులు వారిని అడ్డగించి తరలించారు

## రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బెదిరింపు మెయిల్!



**టాలీవుడ్, అక్టోబర్ 29:** తమిళనాడులో బాంబు బెదిరింపులు మళ్లీ హడలెత్తిస్తున్నాయి. ఈసారి టార్గెట్‌గా మారిన వారు సూపర్‌స్టార్ రజనీకాంత్, నటుడు ధనుష్. చెన్నై డీజీపీ కార్యాలయానికి ఒక గుర్తు తెలియని వ్యక్తి నుంచి వచ్చిన ఈమెయిల్‌లో, రజనీకాంత్, ధనుష్ ఇళ్లతో పాటు కాంగ్రెస్ నేత సెల్వపెరుతంగై నివాసాన్ని పేల్చేస్తామంటూ బెదిరింపులు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దించి సంబంధిత ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. చెన్నైలోని పోయెస్ గార్డెన్, కీల్పాక్ ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇది తమిళనాడులో బాంబు బెదిరింపుల పరంపరలో తాజా ఘటనగా నిలిచింది. ఇంతకుముందు కూడా సీఎం స్టాలిన్, నటి త్రిష, రజనీకాంత్ ఇళ్లకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో పోలీసులు ఈమెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించే దిశగా దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ ఘటనల వెనుక ఒకే ముఠా ఉన్నదా లేదా వేర్వేరు వ్యక్తులు పాల్పడుతున్నారా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది. మొత్తం రాష్ట్రంలో భద్రతా చర్యలను మరింత పెంచినట్టు సమాచారం.

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి




**హైదరాబాద్, అక్టోబర్29:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాలకు సంబంధించి ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణకు పూనుకుంది. ఎమ్మెల్సీ అజారుద్దీన్‌కు మంత్రిగా అవకాశం కల్పించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దీనికి ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్‌ఇచ్చింది. శుక్రవారం ప్రమాణ స్వీకారం రాష్ట్ర మంత్రివర్గంలో మైనారిటీ వర్గానికి చోటు లభించింది. మంత్రిగా అజారుద్దీన్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో మైనారిటీ ఓట్లపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నియోజకవర్గంలో గణనీయ సంఖ్యలో మైనారిటీలు ఉన్నారు. ఇప్పటికే పరోక్షంగా ఎంఐఎం మద్దతు కూడగట్టిన కాంగ్రెస్, తాజాగా మంత్రివర్గంలో మైనారిటీకి చోటు కల్పించడం ద్వారా తమ ప్రాధాన్యతను తెలియజేసింది.

## ఢిల్లీ ప్రియుడి హత్యకేసులో సంచలన విషయాలు



**న్యూఢిల్లీ, అక్టోబర్29:** లక్షలకు లక్షలు ఖర్చు పెట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారు. తమ బిడ్డ బంగారు భవితకు ఆ తల్లిదండ్రులు ఎంతో కష్టపడతారు. తమ పిల్లలు బాగా చదువుకుని, మంచి ఉద్యోగాల్లో స్థిరపడితే తమకు అంతే చాలని రాత్రీపగలు శ్రమిస్తున్నారు. కాని కొందరు మాత్రం తమ స్వార్థం, జెల్సాలకు అలవాటుపడి, జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. చదువుకునే వయసులోనే ప్రేమలు. సహజీవనంఅంటూ రహస్యంగా తమ వాంఛల్ని తీర్చుకుంటున్నారు. ఆకర్షణే ప్రేమగా భావిస్తూ, మోసపోతున్నారు. తద్వారా ఊహించని నష్టాలకు, ఇబ్బందులకు గురవుతున్నారు. దేశరాజధాని ఢిల్లీలోప్రియుడిని హతమార్చినప్రియురాలికిఇదేజరిగింది. యూపీఎస్సీ అభ్యర్థి రామ్ కేశ్ మీనా హత్య కేసులో పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. రామ్ కేశ్ అమృతతో కలిసి ఉన్న ప్రైవేట్ వీడియోలు డిలీట్ చేయకపోవడంతో మరో ఇద్దరితో కలిసి రామ్ కేశ్ ను హత్య చేసింది. తర్వాత దాన్ని ఫైర్ యాక్సిడెంట్ గా చిత్రీకరించింది. పోలీసుల విచారణలో అసలు నిజం బయటపడింది. దీంతో పోలీసులు నిందితులను అరెస్టు చేసి వారి దగ్గర ఉన్న హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ వీడియోలో 15మంది మహిళల ప్రైవేట్ వీడియోలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హార్డ్ డిస్క్ కోసమే హత్య ఫోరెన్సిక్ సైన్స్ విద్యార్థిని అయిన అమృత తన ప్రైవేట్ వీడియోలను డిలీట్ చేయాలని అమృత ఎంతగానో వేడుకుంది. అయినా అందుకు రామ్ కేశ్ నిరాకరించాడు. దీంతో ఆ హార్డ్ డిస్క్ ను తీసుకోవడానికి, రామ్ కేశ్ అడ్డు తొలగించుకోవడానికి అమృత తన మాజీ ప్రియుడు సుమిత్ కశ్యప్, అతని స్నేహితుడు సందీప్ కుమార్ తో కలిసి కుట్ర పన్నింది. హత్యను సాధారణ ప్రమాదంగా చిత్రీకరించేందుకు అమృత తన ఫోరెన్సిక్ పరిజ్ఞానాన్ని, క్రైమ్ వెబ్ సిరీస్ ల నుంచి నేర్చుకున్న పద్ధతులను ఉపయోగించింది. గొంతు నులిమి హత్య చేశారు. పథకంలో భాగంగా, అక్టోబర్ 5న రాత్రి ముగ్గురూ కలిసి రామ్ కేశ్ ఫ్లాట్ కు వెళ్లి గొంతు నులిమి హత్యచేశారు. ఆ తర్వాత ఇది ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంగా కలిపించేలా చేయడానికి, మృతదేహం పై నెయ్యి, నూనె, మద్యం పోశారు. అనంతరం వంటగదిలోని ఎల్పీజీసిలిండర్ రెగ్యులేటర్‌ను తెరిచి, ఫ్లాట్కు తాళంవేసిపారిపోయారు. గ్యాస్ లీకై సిలిండర్ పేలడంతో ఫుటేజ్, కాల్ డేటా విశ్లేషణ ద్వారా ఇది హత్య అని పోలీసులు నిర్ధారించి, అమృతతో సహా ముగ్గురిని అరెస్టు చేశారు. హార్డ్ డిస్క్ తో పాటు హత్యకు ఉపయోగించిన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పోటీపరీక్షల పేరుతో రామ్ కేశ్ మీనా. చదువు పేరుతో అమృత సహజీవనం చేశారు. తమ కెరీర్ జీవితాన్ని అద్భుతంగా మలచుకుంటున్న సమయంలో ఇలాంటి సున్నిత విషయాలకు దూరంగా ఉండడం మంచిది.

## బీహార్ లో నువ్వా నేనా అంటూ ఎన్డీయే కూటమి ఆర్జేడీ



**బీహార్, అక్టోబర్29:** బీహార్‌ఎన్నికలు 2025 దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈసారి ఎన్నికల్లో అసాధారణమైన నిశ్శబ్దం కనిపిస్తోంది. పెద్ద ర్యాలీలు, సభలు, హడావుడి లేకుండా ఓటర్లు మౌనంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. విశ్లేషకుల అంచనా ప్రకారం, ఈ సైలెంట్ వేవ్" ఫలితాల దిశను పూర్తిగా మార్చే అవకాశం ఉంది. ముఖ్యంగా మహిళా ఓటర్లు, యువత ఎవరికి మద్దతు ఇస్తారనే అంశం స్పష్టంగా తెలియకపోవడంతో ఫలితాలు ఊహించలేనివిగా మారవచ్చని చెబుతున్నారు. నిరుద్యోగం, వలసలు వంటి సమస్యలు ఈసారి ఓటింగ్‌పై గణనీయప్రభావం చూపే అవకాశముంది. అటు ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఇటు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఇద్దరూ భారీ హామీలతో ప్రజల మద్దతు సాధించే ప్రయత్నం చేస్తున్నారు. నితీష్ యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఆర్థిక సహాయం వాగ్దానం చేస్తే, తేజస్వీ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని చెబుతున్నారు. 2020 ఎన్నికల్లోలాగే ఈసారి కూడా అంచనాలకు విరుద్ధంగా ఫలితాలు రావచ్చని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. నవంబర్ 6,11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగగా, నవంబర్ 14నఫలితాలు వెలువడనున్నాయి. ఈసారి బీహార్ నుంచి దేశరాజకీయాల్లోనే కొత్త మలుపు తిరగొచ్చని విశ్లేషకుల అభిప్రాయం.

## బంగారం కొట్టుకొని వస్తుంది..ఉప్పాడ ప్రజల నిరీక్షణ

**ఉప్పాడ, అక్టోబర్29:** ఇటీవల వచ్చిన తుఫాన్ బీభత్సం తగ్గిన తర్వాత కాకినాడ జిల్లాలోని ఉప్పాడ తీర ప్రాంతంలో ఒక అపూర్వ దృశ్యం ఆవిష్కృతమవుతోంది. తీరం వెంబడి టన్నుల కొద్దీ బంగారం కొట్టుకువస్తుందనే నమ్మకంతో స్థానికులు, ఇతర జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున ఉప్పాడ వైపు పరుగులు తీస్తున్నారు. బలమైన గాలులు, భారీ అలల కారణంగా సముద్ర గర్భంలో పేరుకుపోయిన వస్తువులు ఒడ్డుకు కొట్టుకువస్తున్నాయని, అందులో బంగారు ముక్కలు కూడా ఉన్నాయని స్థానికులు బలంగా విశ్వసిస్తున్నారు. తీర ప్రాంతంలో నివసించే కొందరు స్థానికులు తమకు ఇప్పటికే కొన్ని చిన్న చిన్న బంగారు ముక్కలు లేదా గవ్వలు, రాళ్ల మధ్య కలిసిపోయిన బంగారు రేణువులు దొరికాయని చెప్పుకుంటున్నారు. ఈ నమ్మకానికి చారిత్రక లేదా శాస్త్రీయ ఆధారం ఏమీ లేనప్పటికీ, తుఫానుల సమయంలో సముద్రపు అడుగు భాగం కదిలి అరుదైన వస్తువులు ఒడ్డుకు వస్తాయనే భావన స్థానికులలో బలంగా ఉంది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి, రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి వందలాది మంది ప్రజలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇసుకను జల్లెడ పట్టడానికి, రాళ్ల సందుల్లో వెతకడానికి ఉప్పాడ తీరానికి చేరుకుంటున్నారు.